## నా కార్ల విషయంలో తప్పు చేస్తే కేంద్రం చర్యలు తీసుకోవచ్చు: కేటీఆర్

చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీత మంచి మెజారిటీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజల ఆశీర్వాదం కేసీఆర్‌కు ఉందని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌లో మొన్నటి ఎన్నికల్లో గెలిచామని.. నిన్న గెలిచాం.. రేపూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పెద్దలకు హైడ్రా చుట్టం.. పేదలకు భూతమని ధ్వజమెత్తారు. వివేక్, కేవీపీ రామచంద్రరావు, తిరుపతి రెడ్డి ఇళ్లను హైడ్రా ఎందుకు కూల్చదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# నాదే గెలుపు

ప్రజలకు గోపీనాథ్ పెద్ద కొడుకుగా ఎప్పుడూ అందుబాటులో ఉండేవారని స్పష్టం చేశారు. పార్టీలో అందర్నీ కలుపుతూ ముందుకు వెళ్తానని వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకత్వం మద్దతుతోనే ఇక్కడి వరకూ వచ్చానని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను తన భర్త గోపీనాథ్ పటిష్టంగా తయారు చేశారని మాగంటి సునీత పేర్కొన్నారు.

## శ్రీ బంగారు మైసమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం



**మేడిపల్లి ,సెప్టెంబర్ 26 (నమస్తే హైదరాబాద్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బంగారు మైసమ్మ ఆలయం దగ్గర శ్రీ బంగారు మైసమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా దేవీ నవరాత్రులు సందర్భంగా దుర్గామాత అమ్మవారిని నెలకొల్పి భక్తులకు పూజలు అందిస్తూ నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమానికి వందలాది మంది భక్తులు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటూ. అన్నదాన ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న యూత్ అసోసియేషన్ కి ఇక్కడికి విచ్చేసిన భక్తులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు. మునికొండ సురేష్, కంచర్ల వెంకటేష్, రాపోలు రాకేష్, దేవుని శ్రీపాల్, రాపోలు పవన్, వికాస్, జనగే సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల కార్యాలయాలు నిర్మించాలి



**నాగారం నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 26)** అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల కార్యాలయాలు నిర్మించాలని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గంట మహేందర్ అన్నారు. నాగారం మండలం ఏర్పడిన దగ్గర నుండి ఇప్పటివరకు సొంత ప్రభుత్వ కార్యాలయాలు లేవు.ఇటీవల నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తిరుమలగిరిలో జరిగిన మీటింగ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత భవనాలకు నిధులు కేటాయించడంతో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నేషనల్ హైవే 365 బి కి ఆనుకొని ఉన్న ఆర్ అండ్ బి బంగ్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని శుక్రవారం నాగారం మండల తహసిల్దార్ హరికిషోర్ శర్మ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసింహుల గూడెం పేరబోయిన గూడెం వర్ధమానుకోట ఈటూరు మాసిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని రవాణా సౌకర్యానికి అనుకూలంగా ఉన్నటువంటి నాగారం బంగ్లా వద్ద ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని కోరారు.



**నమస్తే హైదరాబాద్:** పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో, అంగరంగ వైభవంగా దసరా నవరాత్రులు జరగబోతున్నశుభ సందర్భంగా శుక్రవారం ఐదవ రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు శ్రీ మహాలక్ష్మి గా దర్శనం ఇస్తున్నారు. మహిళలకు ఉచిత గిఫ్ట్ కలదు యావన మంది భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలి అని పిలుపునిచ్చారు.

# ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సభ

**తిరుమలగిరి, సెప్టెంబర్ 26 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** శుక్రవారం రోజు తిరుమలగిరి ఎక్స్ రోడ్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమాన్ని మండల రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. రజక సంఘం నాయకులు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ నేటి యువతర%శీ% ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పులిమామిడి సోమన్న ఉపాధ్యక్షులు ఓడపల్లి సోమనసయ్య ప్రధాన కార్యదర్శి పులిమామిడి వెంకన్న కోశాధికారి పోరెళ్ల వెంకన్న,గౌరవాధ్యక్షులు అమరగంటి నరసయ్య, పులిమామిడి మల్లయ్య, పులిమామిడి యాకయ్య, పోరెళ్ల లక్ష్మయ్య,పులిమామిడి బిక్షం, నలుగురి రమేష్, అమన గంటి యాదగిరి, పులిమామిడి నరేష్, అమనగంటి కృష్ణా, అమనగంటి బలరాం,పులిమామిడి యాకయ్య, వడ్లకొండ గంగాధర్,అమనగంటి సత్యం,పులిమామిడి, పులిమామిడి మహేష్, పరశురాములు, పాల్గొనగా ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు నరేష్ స్రవంతి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,ఉన్నత పాఠశాల తిరుమలగిరి ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య,మాజీ ఎంపీపీ జరిపోతుల శోభారాణి, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, టిఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రవీణ్, బీసీ సంఘం



నాయకులు రాంబాబు, బిజెపి నాయకులు మేడబోయిన యాదగిరి, చేను శ్రీనివాస్, బత్తుల శీను,వంగర బ్రహ్మం, గిలకత్తుల రామ్, చింతకింది సోమనారాయణ, శోభ మేడం విజయ్ కుమార్, నాతి వీరమల్లు, మంచిల్ల మహేందర్,నాగు వెంకన్న బూర్గుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**తిరుమలగిరి,సెప్టెంబర్ 26 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) :**తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాదాలు అందజేసిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో కరువు, కాటకాలు రాకుండా పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సంతోషంగా ఉండాలని దుర్గమాతను వేడుకున్నారు. ప్రతీ ఒక్కరిపై అమ్మవారి కరుణ, కృపా ఉండాలని... ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల



పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ సంకేపల్లి నరోత్తం రెడ్డి ధూపటి రవీందర్ యాకుబ్ నాయక్ కందుకూరి ప్రవీణ్, బాబు కొంపెల్లి రామ్మూర్తి గౌడ్ ఎర్ర గణేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

## ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు

**పోచారం సెప్టెంబర్ 26 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలోని దేవి నవరాత్రులు పురస్కరించుకొని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద భక్తులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 5వ రోజు అమ్మవారిని మహాలక్ష్మి రూపంలో అలంకరించి ఆర్ జీ కే కాలనీవాసులను చల్లగా చూడాలని అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని దుర్గామాత మాలాధారణ స్వాములు ఎంతో అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా అమ్మవారికి క్షీరాన్నం బెల్లంన్నం దూప దీపాలు నైవేద్యంగా సమర్పించి పూజా కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా మా ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం దుర్గామాత, అమ్మవారిని ఈ నవరాత్రులు అమ్మవారిని తొమ్మిది రూపాయలలో అలంకరించుకుని ఆదర్శ యూత్ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని మాలాధారణ స్వాములకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా



అన్ని సౌకర్యాలు మంటపం వద్ద ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ కమిటీ మెంబర్స్ మలాదరణ స్వాములు మహిళలు భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ లో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మ వారి దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో , శాంతి సౌభాగ్యాలతో జీవించాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు. అదేవిధంగా ఎంతో ప్రసిద్ధి చెందిన తుల్జాభవాని అమ్మవారి ఆలయ పునరుద్దీకరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అతి త్వరలో చేపట్టబోతున్నామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తుల్జా భవాని టెంపుల్ ఈఓ సత్య చంద్ర రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, వార్డు మెంబర్ కవిత గోపాలకృష్ణ, వార్డ్ మెంబర్ రాము, పవన్ గుప్తా, పాండు, రవి యాదవ్, కృష్ణ, నటరాజ్, కిరణ్ యాదవ్, శేఖర్, సంపత్, మల్లేష్ యాదవ్, శ్రీనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నవదుర్గ ఫ్రెండ్స్ అద్వర్యం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మండపం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని , ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నవదుర్గ ఫ్రెండ్స్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు



## చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన బండి రమేష్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఆమె చూపిన బాట నేటికీ అనుసరణీయమని టిపిసి ఉపాధ్యక్షుడు % డ% జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి, మూసాపేట లో గల ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి రమేష్ ఘనంగా నివాళులర్పించారు. దుష్టశక్తులపై ఐలమ్మ పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యాదగిరి, సత్యనారాయణ, నరసింహ యాదవ్, రాజు, తూము సంతోష్, శివ చౌదరి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో పర్యటించిన సీపీ అవినాష్ మొహంతి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాటర్ లాగింగ్ పాయింట్లను శుక్రవారం సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి పరిశీలించారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హెూం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైతే వెంటనే ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేయాలని ఆదేశించారు.అలాగే, నీరు తొలగించడానికి జీహెచ్ఎంసీ,హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్షీణించే అవకాశం ఉన్న బాటిల్‌నెక్ పాయింట్ల వద్ద రద్దీ తగ్గించే చర్యలు తీసుకోవాలని,వాహనదారులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ట్రాఫిక్ సజావుగా నడవడానికి, ముఖ్యంగా బాటిల్‌నెక్ పాయింట్ల వద్ద రద్దీ తగ్గించే చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిబ్బందిని ఆదేశించారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు

**ఉప్పల్, సెప్టెంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా రామంతపూర్ చిన్న చెరువు దగ్గర ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి , పిసిసి యూత్ మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్ , రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ జనరల్ సెక్రెటరీ సూర్వి మురళి గౌడ్ , విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బిక్షపతి చారి , టి ప్రవీణ్ కుమార్, రామంతపూర్ రజక సంఘం సభ్యులు, ఈ సందర్భంగా జనం పల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, తవిడబోయిన గిరిబాబు లు మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట ప్రతిభను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆమె ఉద్యమ స్ఫూర్తి వల్లే స్ఫూర్తి వల్లే తెలంగాణ ఉద్యమం కొనసాగిందని స్పష్టం కొనసాగిందని స్పష్టం చేశారు. చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.




## నూతన బేకరి ప్రారంభించిన కొమ్మిడి మహిపాల్ రెడ్డి



**ఘట్కేసర్ సెప్టెంబర్ 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో మేడబోయిన మితేష్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు
నూతనంగా ప్రారంభించిన బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు రేసు లక్ష్మా రెడ్డి, బొక్క కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చండీ హెూమం నిర్వహించిన ఆర్య వైశ్య సంఘం



**ఘాట్ కేసర్ సెప్టెంబర్ 26 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘాట్ కేసర్ మున్సిపల్ పరిధిలోని ఆర్య వైశ్య కళ్యాణ మండపం, వాసవి మత ఆలయ ఆవరణలో చండీ యాగం నిర్వహించిన ఆర్య వైశ్య సంఘం సభ్యులు. దేవిశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు శ్రీ మహాలక్ష్మి అవతారంలో శ్రీ వాసవి మాత దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు పురుషులు భక్తుల తో కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ 130'వ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు ఆమెకు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు.
కూకట్ పల్లి రజక సంఘం ఆధ్వర్యంలో తూర్పు కమాన్ (గావిన్) వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల నుంచి ఘన నివాళులు అర్పించారు. వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమంలో పాల్గొన్నందుకు రాజేశ్వరరావు కి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.
అనంతరం వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి. ఆమె బలిదానం ప్రతి తరానికి మార్గదర్శకం. నేడు తెలంగాణ సమాజం స్త్రీ శక్తి, ధైర్యం, సమానత్వం, న్యాయం కోసం కదిలే ప్రతి క్షణంలో చాకలి ఐలమ్మ జ్ఞాపకం ఉజ్వలంగా నిలిచిపోతుందని కొనియాడారు.



## పిడుగుపాటుకు గురై బర్రె మృతి

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** పిడుగుపాటుకు గురై బర్రె మృతి చెందింది ఈ సంఘటన దేవరుప్పుల మండలం నిర్మల గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సుధా గాని యాదగిరి గౌడ్ రోజు మాదిరిగానే వ్యవసాయ పొలం వద్ద ఉన్న వేప చెట్టుకు బర్రెను కట్టేశాడు. ఉదయం సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పడటంతో బర్రె అక్కడికక్కడ మృతి చెందింది. సుమారు లక్ష యాభై వేలు రూపాయలు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.



## నాగారం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ కె యాకూబ్



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 26)** నాగారం మండల నూతన ఎస్ఐగా ఎస్కె.యాకూబ్ శుక్రవారం భాధ్యతలు చేపట్టారు. నాగారం ఎస్ఐగా పనిచేస్తున్న ఎం.ఐలయ్య వీఆర్‌కు అటాచ్ కావడంతో ఆయన స్థానంలో సూర్యాపేట డీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఎస్కె.యాకూబ్ నాగారం ఎస్ఐగా నియమితులైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన ఎస్ఐగా భాధ్యతలు చేపట్టిన యాకూబ్‌కు నాగారం పోలీస్‌స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఐలమ్మ జయంతి వేడుకలు



**తిరుమలగిరి, సెప్టెంబర్ 26. (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం నాడు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి తాసిల్దార్ హరిప్రసాద్ ఆర్ఐలు సుజిత్, జార్జి రెడ్డి, అనితా, అశోక్ తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు

## ఘట్కేసర్ గవర్నమెంట్ హాస్పటల్లో బతుకమ్మ వేడుకలు

**ఘట్కేసర్ సెప్టెంబర్ 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గవర్నమెంట్ హాస్పటల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింగ్ సూపర్వైజర్ సంతోష్ అమ్మ, హెడ్ నర్స్ శారద విచ్చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బతుకమ్మ శుభాకాంక్షలు, మరియు దసరా శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం బతుకమ్మ పాటలతో నర్సింగ్ స్టాఫ్ అంతా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.



# గోపి చెరువు పక్కన ఉన్న కాల్వకు మరమ్మతులు పనులు చేపట్టాలి





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం చిన్నమదూరు గోపి చెరువు అలుగు పోయడం వల్ల చెరువు పక్కన ఉన్న రైతుల పొలాలు నీట మునిగి నష్టం వాటిల్లుతుంది. కాలువ సరిగా లేకపోవడం వల్ల రైతుల పంట పొలంలోకి నీళ్లు వచ్చి 15 ఎకరాల పత్తి చేను 20 ఎకరాల వరి చేను నిండా మునిగింది. అక్కడ ఉన్న రైతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారులు ఆ కాలువ మరమ్మతులు పనులు చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు నిండా మునిగిన పత్తి చేను వరి చేనుకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కొడకండ్ల మాజీ ఏఎంసి డైరెక్టర్ మైదం జోగేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాందేవ్ రావు హాస్పిటల్ పర్యవేక్షణలో దివ్యాంగులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్






**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):** శుక్రవారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు డిజేబుల్డ్ రైట్స్ ఫోరం ఎబిలిటీ ఫెస్ట్ 2025 సందర్భంగా ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను ఎన్ ఐ ఈ పి ఐ డి ఆడిటోరియం,మనో వికాస్ నగర్ సికింద్రాబాద్ లో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో దివ్యంగులను పరీక్షించే పరీక్షలు చేయడం జరిగింది. దీనిలో 9 సంవత్సరాలనుండి 80 సంవత్సరాలవరకు ఉన్న 586 మందిని పరీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్ ఐ ఈ పి ఐ డి డైరెక్టర్ మేజర్ డా.రామ్ కుమార్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, కొల్లి నాగేశ్వర్, ధనుంజయ, దివ్యంగుల అధ్యక్షులు శ్రీనివాస్, మరియు దివ్యంగుల సంఘ ప్రముఖులు అందరు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో రాందేవ్రావు హాస్పిటల్ కన్సల్టెంట్స్, డి ఎం ఓ లు, నర్సులు, ఫార్మసీ స్టాఫ్, ల్యాబ్, డెంటల్ మొదలైన వారు పాల్గొని దివ్యంగులను పరీక్షించడం జరిగింది. ఈ క్యాంపు చేయడం చాలా ఆనందం గా ఉందని హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డా.కమలాకర్ అన్నారు. దివ్యంగులకు మరింత సేవలు అందించాలని విక్రందేవ్రావు, మీరా రావ్, అపర్ణ రావ్, ప్రశాంత్ రెడ్డీ అన్నారు.

ఈ క్యాంపు సీఈఓ డా. ఎన్ యోబు ప్రత్యేక పర్యవేక్షణలో జరిగింది.ఈ క్యాంపు లో డా.మని, డా.అక్షిత, డా.అయేషా, డా.ప్రసన్న, .కల్పన, శ్రవణ్ రెడ్డి, భావన,రుక్మాల్ రూప, భాగ్య, సృజన, ఠాగూర్ మరియు నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇటుకల పురుషోత్తం, జక్కా వెంకట్ రెడ్డి





**పోచారం సెప్టెంబర్ 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడ టీచర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 26 సెప్టెంబర్ 2025 రోజున ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం బైరు రాములు గౌడ్ మాజీ సర్పంచ్ గెస్ట్ హౌస్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ శ్రీ ఇటికాల పురుషోత్తం పాల్గొని, తాను మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది ఆదర్శవంతమైనది ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విలువలతో కూడిన విద్యా బోధన చేస్తూ సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తిలో బాధ్యతగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుటకు కృషి చేయాలని తెలిపారు. పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజంలో మార్పులు తీసుకురావడానికి కృషి చేయాలని అదేవిధంగా సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు నేను కూడా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న కుటుంబం నుంచి వచ్చాను కాబట్టి ఉపాధ్యాయుల యొక్క అవసరాలు ఆలోచనలు అనుగునంగా పాలనలో విద్యా వైద్యం అభివృద్ధికి కృషి చేశానని భవిష్యత్తులో కూడా కృషి చేయడానికి ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, వ్యవస్థాపక అధ్యక్షులు తొంట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు నాగమల్లు, జాయింట్ సెక్రెటరీ రవి, శివ నారాయణ, కోశాధికారి తొంట కృష్ణ , డాక్టర్ రవితేజ, సలహాదారులు తిరుమల్ రెడ్డి, శ్రవణ్ కుమార్, సుదర్శన్, భాను ప్రసాద్, బింగి భాస్కర్, రజిత, సునీత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్ సెప్టెంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** రజక సేవా సంఘం రజక సంఘం అధ్యక్షులు బి. నర్సింగ్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ ఉప్పల్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, రజక సంఘం సభ్యులు ప్రధాన కార్యదర్శి ఎం అంజయ్య, మల్లేష్, రామచంద్ర, మడికట్ల శ్రీనివాస్, రాములు, మద్దూరి శ్రీనివాస్, జి. శ్రీనివాస్, ఆంజనేయులు, యాదయ్య, సత్యనారాయణ, కాలనీ వాసులు గడ్డం సాయి,బిల్లకంటి చిన్న,సుధాకర్,అనిల్,శంకర్,సుదర్శన్,వెంకటేష్ గుప్తా,సాయి,చోట, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ సెప్టెంబర్ 26 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం(27.09.2025) ఘట్కేసర్ ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం 10 నుంచి 10:30 వరకు విద్యుతంత్రయ ప్రాంతాలు కొర్రెముల విలేజ్, చౌదర్ గూడా, వెంకటాపూర్, మక్త, తెనుగుడం, 2 బిహెచ్కె, బాలాజీ నగర్, సాడా తల్లి గూడా, సుప్రభాత్ టౌన్షిప్, ఓయూ కాలనీ, కొర్రెముల ఎక్స్ రోడ్. ఉదయం 11 నుంచి 11:30 వరకు ఆ జీకే బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, మెమరీల్డ్ హైట్స్, సూర్య నగర్, పి అంటే కాలనీ, వెస్ట్ కమల నగర్, విశ్వం విహార్, సుమా రెసిడెన్సి, గురు ఎన్క్లేవ్, భగత్ సింగ్ నగర్, అయోధ్య కాలనీ, ఎస్సీ కాలనీ, సాయి నగర్ ఈస్ట్, బాపూజీ నగర్, అరుణోదయ కాలనీ.

మధ్యాహ్నం 1300 నుంచి 13:30 వరకు రేణుక ఎల్లమ్మ, మత్త విలేజ్, శ్రీ సాయి గార్డెన్, విఠలేశ్వర కాలనీ, కొర్రెముల గ్రామపంచాయతీ, వెంకటాపురం గ్రామపంచాయతీ, తెనగూడెం గ్రామపంచాయతీ, 3 బిహెచ్కె.

మధ్యాహ్నం 1400 నుంచి 14:30 వరకు మారుతి నగర్, పి ఎన్ టి కాలనీ, పార్ట్ ఆఫ్ ఓం విహార్ కాలనీ, మధ్యాహ్నం 1500 నుంచి 15:30 వరకు వెస్ట్ కమల నగర్, భరత్పూర్ కాలనీ, వినాయక నగర్, శ్రీనివాస నగర్ కాలనీ, ఓం విహార్ కాలనీ, మారుతి నగర్, ప్రశాంతినగర్, శ్రీ సాయి నగర్, క్రాంతి కాలనీ , వీజీ కాలనీ, వివేకానంద కాలనీ.

సాయంత్రం 1600 నుంచి 16:30 వరకు కొర్రెముల విలేజ్, చౌదరిగుడా విలేజ్, వెంకటాపూర్, మక్త, తెనుగుడం, 2బిహెచ్కె, బాలాజీ నగర్, సాడా తల్లి గూడా, సుప్రభాత్ టౌన్షిప్, ఓయూ కాలనీ, కొర్రముల ఎక్స్ రోడ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సింగపురం ఇమ్మానుయేల్



**వేలేర్ సెప్టెంబర్ 26 నమస్తే హైదరాబాద్** వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో డెంగ్యూ జ్వరముతో బక్క రాజు కుమారుడు బక్క శివ కుమార్ 24న మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సింగపురం ఇందిర కుమారుడు సింగపురం ఇమ్మానుయేల్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ ఆర్థిక సాయం అందించారు. విన్న వయసులో డెంగ్యూ వ్యాధి బారినపడి మృతి చెందడం దయనీయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెల శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపిటిసి బాల్లే వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కమ్మగొని ప్రభాకర్ గౌడ్, బట్టు అంజయ్య, కర్రన్న మల్లయ్య, రాజిరెడ్డి, బాపిరెడ్డి, సాగర్, సతీష్, రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

**ఉప్పల్, సెప్టెంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామంతాపూర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హబ్సిగూడతెలంగాణ కేసరి డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని , ఆమె సాధించిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు.చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, నిజాం నవాబుకూ, ఆయన తొత్తులైన భూస్వాములకూ వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తి నిచ్చారని పేర్కొన్నారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ తెలంగాణ వీర వనిత అన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ రజక సంఘం అధ్యక్షుడు బొడ్డుపల్లి దానయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి జిత్తు,వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి రవి, కోశాధికారి బొడ్డుపల్లి సత్యనారాయణ,సలహాదారులు బొడ్డుపల్లి కృష్ణ, బొడ్డుపల్లి పెద్ద శంకర్ ,బొడ్డుపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్, సెప్టెంబర్ 26 ( నమస్తే హైదరాబాద్ )** రజక సేవ సంఘం రామంతపూర్ వారి ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ పాలనపై, రజాకార్ల రాక్షసత్వంపై, వెట్టి చాకిరి విముక్తి కోసం, భూమి కోసం భుక్తి కోసం పోరాడిన లివీరనారి చాకలి ఐలమ్మ జయంతి ని పురస్కరించుకొని రామంతపూర్ లోని రజక సంఘం ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ముఖ్యఅతిథిగా రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు విచ్చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రామంతపూర్ రజక సేవా సంఘం అధ్యక్షులు దానయ్య, గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి రవి, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి జిత్తు, ట్రెజరర్ బొడ్డుపల్లి సత్యనారాయణ, కృష్ణ, శంకర్, ఆనంద్, ముత్యం, చిన్న శంకర్, భీమేష్, శ్రీను, లింగం, రాజేష్, బిక్షపతి, బాలరాజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం గుడ్‌న్యూస్.. సింగరేణి సహా బొగ్గు పరివార్ కార్మికులకు రూ. లక్ష బహుమతి!



దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (%లూా=%) ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రీమియం లేకుండా బీమా కవరేజ్: ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు. శాశ్వత ఉద్యోగులకు రక్షణ: మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.యూనిఫాం డ్రెస్ కోడ్: కోల్ ఇండియా లిమిటెడ్ (%జ×ూ%), దాని అనుబంధ సంస్థలలో, %జవీణ% నుండి కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం.

పెరిగిన ఎక్స్-గ్రేషియా ప్రయోజనాలు: ఎక్స్-గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారు

ప్రధాని మోదీ చెప్పినట్లుగా, "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది." ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూలస్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తినిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

### సాధిద్దాం సాధిద్దాం, చాకలి ఐలమ్మ ఆశయాలను సాధిద్దాం
### తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి వీరనారిమని చాకలి ఐలమ్మ





**ఉప్పల్, సెప్టెంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శుక్రవారం లాంచలంగా ఆవిష్కరించారు.

అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చాకలి ఐలమ్మ విగ్రహాన్ని చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీ ఏర్పాటు చేయడం నిజంగా చాలా సంతోషదాయకమని అదే విధంగా తెలంగాణ పోరాట వనిత చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం కార్పోరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిలుకా నగర్ డివిజన్ లో రజక సామాజిక వర్గానికి చెందిన ఎన్నో కుటుంబాలు నివసిస్తున్నాయని వారంతా ఐలమ్మ వారసులుగా ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రతి ఒక్కరూ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఐలమ్మ ఆశయ సాధనలో పాత్రధారులు కావాలని కొనియాడారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ బాధ్యులు రాగిడి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ మడేలయ్య రజక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామాంతపూర్ ,హబ్సిగూడ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ,హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8 గ్రీన్ హిల్స్ కాలనీ లో హబ్సిగూడ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలవమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం బానిస సంకెళ్లనుండి విముక్తికోసం సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన వీరత్వం తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని, తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనం అని పరమేశ్వర్ రెడ్డి గారు తెలిపారు,,

తెలంగాణ అస్తిత్వానికి పోరాట తత్వానికి నిదర్శనంగా చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని వారి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో రామంతాపూర్ రజక సంఘం నాయకులు దానయ్య, జిత్తు, కృష్ణ, రవి, సత్యనారాయణ, ప్రసాద్,విజయ్,చిట్టి,అరుణ్ సాయి,భీమేష్, రాజేష్, శంకర్, శ్రీనివాస్,బిక్షపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌఫిక్, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,గరిక సుధాకర్,జలీల్ పాషా,ఉపేందర్ రెడ్డి, రాజి రెడ్డి, భాస్కర్ గంగ పుత్ర, లుకాస్, ముత్యాల జంగయ్య, ముత్యాల బాబు, సత్తి రెడ్డి,సుధాకర్,కే స్వామి,జి. స్వామి, అలీమ్, బుల్లెట్ అశోక్, సందీప్, భాస్కర్,జిల్లు,జంగయ్య, శ్రీధర్, కాషామల్లా శంకర్,చింటూ గణేష్, సలీం,గౌతమ్,అంబిక, మెంగా శోభ.హబ్సిగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులులిబోపన్నపల్లి సుధాకర్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయ్,పేట మురళీకృష్ణ ముదిరాజ్,ధర్మ నాయక్,రాజన్న ,వాసు,హబ్సిగూడ రజక సంఘం అధ్యక్షులు వెంకటేష్,వైస్ ప్రెసిడెంట్. దేవయ్య జనరల్ సెక్రెటరీ మున్నా, క్యాషియర్ నాగరాజు,బాడీ మెంబర్స్ జె నాగరాజు జై శ్రీనివాసులు శివరాజు శ్రీనివాసులు కొమరయ్య నరేంద్ర శ్రీనివాస్ నాగయ్య నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# మరో ముందడుగు




వెలిగొండ ప్రాజెక్టు పనులు మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. సుమారు 4.43 లక్షల ఎకరాల ఆయక ట్టుకు సాగు నీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించేందుకు ఉద్దేశించి ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.10వేల కోట్లకు చేరుకుంది. ఇప్పటి వరకు రూ.6వేల కోట్లు ఖర్చు చేశారు. పలు క్లిష్టమైన పనులు గత టీడీపీ ప్రభుత్వ కాలంలోనే పూర్తయ్యాయి. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నీరివ్వలేకపోయారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగొండపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. పలుసార్లు సమీక్షలు నిర్వహించి లోటుపాట్లను గుర్తించారు. జిల్లా నేతల విజ్ఞప్తి, సీఎం ఆదేశాలతో గత ఏడాది అక్టోబరు 29న జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వెలిగొండ ప్రాజెక్టును సందర్శించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఇతర ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులతో కలిసి పనులను పరిశీలించారు. వివిధ సమస్యలను, పనుల్లో లోటుపాట్లను గుర్తించిన ఆయన సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు.ఫీడర్ కాలువే కీలకం

కృష్ణానది నుంచి టన్నెల్ ద్వారా దోర్నాల మండలం కొత్తూరు వద్దకు చేరే నీరు అక్కడి నుంచి సుమారు 21.80 కి.మీ మేర ఫీడర్ కాలువ ద్వారా నల్లమల సాగర్ (ప్రాజెక్టు)లోకి చేరుతుంది. గతంలో జలయజ్ఞంలో భాగంగా ఆ కాలువను తవ్వారు. అనేక ఏళ్ల క్రితం తవ్వడం, పనుల్లో నాణ్యత లోపంతో ఫీడర్ కాలువ చాలాచోట్ల దెబ్బతింది. భారీ వర్షాలకు కాలువ కట్టలు తెగిపోయాయి. అనేక చోట్ల మట్టిలో బొరియలు (రంధ్రాలు) పడి నీరు నిలిచే పరిస్థితి లేకపోవడం, ఇతరత్రా లోపాలను మంత్రి నిమ్మల తన పర్యటన సమయంలో గుర్తించారు. కాలువ ఉన్న పరిస్థితి ప్రకారం దాని ద్వారా నీరు ప్రాజెక్టుకు చేరే అవకాశం లేదన్న అభిప్రాయానికి వచ్చారు. అందుకు శాశ్వత పరిష్కారం గురించి సమీక్ష సందర్భంగా అధికారులను మంత్రి కోరారు. మొత్తం కాలువను లైనింగ్ చేయడం, అవసరమైన ప్రాంతాలలో కట్టలకు సిమెంట్ గోడల నిర్మాణం అవసరమని అధికారులు నివేదించారు. దీంతో అక్కడి మట్టి నమూనాలు, ఇతర పరీక్షలు చేయించాలన్న మంత్రి నిమ్మల సూచనలతో హైదరాబాద్ నుంచి నిపుణులను పిలిపించి ఆ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఫీడర్ పనుల కోసం రూ.456 కోట్లు అవసరమని ప్రాజెక్టు అధికారులు నివేదించారు.

ప్రాజెక్టు పూర్తికి 2,059కోట్లు అవసరం

వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేయాలంటే రూ.2,059 కోట్లు అవస రమని అంతిమంగా అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. 20 రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత స్థాయిలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఈ నిధుల అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. అనుకున్న విధంగా వచ్చే ఏడాది ఆగస్టుకు తొలిదశ పూర్తి చేయాల్సిందేనని అధికారులను ఆదేశించిన సీఎం.. నిధుల కల్పనకు భరోసా ఇచ్చారు. వాటిలో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు ప్రతిపాదించిన రూ.456 కోట్లు మినహా మిగతావి ఇప్పటికే చేస్తున్నవి కనుక కొత్తగా టెండర్లు పిలవాల్సిన అవసరం లేదు. నిధులను పనులు చేసే కొద్దీ.. సహాయ, పునరావాస చర్యల నిధులను నిర్వాసితుల తరలింపు సమయంలో ఇచ్చే అవకాశం ఉంది.

మంత్రి నిమ్మల ప్రత్యేక చొరవ

ఫీడర్ కాలువకు సంబంధించి రూ.456 కోట్లు మంజూరు చేస్తే టెండర్లు పిలవాల్సి ఉంటుంది. ఆ ప్రక్రియ ఆలస్యమైతే నిర్దేశిత లక్ష్యం లోపు పనులు పూర్తిచేయడం కష్టమని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై సీఎం స్పందించి తక్షణ చరకుఉ సీఎంవో అధికారులను ఆదేశించగా జలవనరులశాఖ మం త్రి నిమ్మల మరింత చొరవ తీసుకున్నట్లు సమాచారం. దీంతో ఫీడర్ కాలువ లైనింగ్, సిమెంట్ గోడల నిర్మాణానికి రూ.456 కోట్లు మంజూరు చేస్తూ శుక్రవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. తద్వారా వచ్చే ఏడాది ఆగస్టుకు తొలిదశ పూర్తివైపు ప్రభుత్వ చర్యలు సాగుతున్నట్లు స్పష్టమవుతోంది.

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మరో అడుగు ముందుకు పడింది. అత్యంతకీలకంగా భావిస్తున్న ఫీడర్ కాలువ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అందుకు అవసరమైన రూ.456 కోట్లను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెలిగొండపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి నిధులకు భరోసా ఇచ్చిన 20 రోజులకే ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. తద్వారా వచ్చే ఏడాది ఆగస్టు ఆఖరు నాటికి వెలిగొండ తొలిదశ పూర్తిపై సీఎం చెప్తున్న హామీకి అనుగుణంగా చర్యలు కనిపిస్తున్నాయి.

## కోలగోట్ల గ్రామంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,దుర్గి మండల పరిధిలోనీ కోలగోట్ల గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎంపీడీవో శివప్రసాదరావు నిర్వహించారు.అలాగే ఆయన మాట్లాడుతూ దేశానికి పల్లెటూర్లు పట్టుకొమ్ములని ప్రతి గ్రామంలో ప్రజలు పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యంగా జీవించాలని ఆయన అన్నారు.అలాగే కోలగుట్ల గ్రామపంచాయతీ సెక్రటరీ వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి కోలగొట్ల గ్రామ ప్రజలందరూ పాల్గొని అంగన్వాడీ టీచర్లు తో పాటు గ్రామంలోనే ప్రతి రోడ్డును శుభ్రపరచడంలో ముందు ఉన్నందుకు ఆనందంగా ఉందని ఇలాగే గ్రామ ప్రజలందరరూ పారిశుద్ధతను పాటిసస్తూ సంతోషంగా జీవించాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసారావు,సెక్రెటరీ వై వెంకటేశ్వర్లు స్వచ్ఛభారత్ దుర్గి మండల కోఆర్డినేటర్ బి.బెంజిమెన్ అంగనవాడి సూపర్వైజర్ జి.నాగేంద్రమ్మ,టీచర్స్, మరియు గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భావి భారతాన్ని తీర్చండి ఉపాధ్యాయులకు జూలకంటి అభినందనలు.




**నమస్తే హైదరాబాద్ :** మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉపాధ్యాయుల చేతుల్లోనే భావి భారతాన్ని తీర్చే శక్తి ఉంటుందని పేర్కొన్నారు. డీఎస్సీలో సత్తా చాటి,నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శుక్రవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ చేతులు మీదిగా నియామక పత్రాలు అందుకున్న మాచర్ల నియోజకవర్గ నూతన ఉపాధ్యాయుల బృందం శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటిని కలవగా వారిని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగా డీఎస్సీలో మాచర్ల నియోజకవర్గం నుంచి 98 మంది డీఎస్సీ అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.పల్నాడు జిల్లాలో అత్యధికంగా మంది నూతన ఉపాధ్యాయులుగా మాచర్ల నియోజకవర్గం నుంచి ఎంపికకావడం గర్వకారణమన్నారు. అలానే యువత విద్యా,ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మరింతగా పోటీపడి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈ సందర్భంగా జూలకంటి ఆకాంక్షించారు.

## మహాలక్ష్మి దేవిగా చౌడేశ్వరి దేవి.!!



**నమస్తే హైదరాబాద్ :** ఎద్దవడుగూరు మండలంలో దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని పెద్దవడుగూరు బస్టాండ్ వద్దనున్న చౌడేశ్వరి దేవి దేవాలయం నందు శరన్నవరాత్రులు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు ఈ సందర్భంగా విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారని శరన్నవరాత్రుల్లో అమ్మవారిని దాదాపు లక్ష రూపాయలతో మహాలక్ష్మి దేవి గా అలంకరణలో చౌడేశ్వరి దేవి అమ్మవారిని అలంకరించిన సంగతి తెలుసుకున్న భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు అదేవిధంగా అయోధ్యలో రాముని విగ్రహం చేసిన వ్యక్తి చౌడేశ్వరి దేవి విగ్రహం కూడా చేయడం విశేషం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## సెక్రటరీ లక్ష్మీకాంత్ ను అభినందించిన ఎండిఓ రాజలక్ష్మి



**నమస్తే హైదరాబాద్ :** మేదరమెట్ల లోని చెత్త సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఎండిఓ రాజ్యలక్ష్మి పరిశీలించారు. చెత్త సంపద కేంద్రం ద్వారా గ్రామ పంచాయతీకి వస్తున్న ఆదాయాన్ని గురించి ఆమె సెక్రటరీ లక్ష్మీకాంత్ ను అడిగి తెలుసుకున్నారు. వానపాముల పెంపుదల, వేస్ట్ వ్యర్థాల సేకరణ తదితర అంశాల గురించి ఎండిఓ రాజ్యలక్ష్మి ఆరా తీశారు. చెత్త సంపద కేంద్రం ఆవరణం నందు మొక్కల పెంపుదలపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వహణ తీరు సక్రమంగా ఉందని ఇదేవిధంగా కొనసాగించాలని ఎండిఓ రాజలక్ష్మి సూచించారు. మండలంలో నగరం మెట్లలో చెత్త సంపద కేంద్రం ప్రథమ స్థానంలో నిలిచిందని ఎండిఓ రాజలక్ష్మి తెలియచేశారు. నిర్వహణను బాధ్యతగా తీసుకున్న సెక్రటరీ లక్ష్మీకాంత్ ను ఆమె అభినందించారు.

## సేవే లక్ష్యంగా “కె అర్ కె “ట్రస్ట్.




**నమస్తే హైదరాబాద్ :** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లో కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ సేవా కార్యక్రమం లలో గత 5సంవత్సరంలుగా కొనసాగుతుంది. కరోనా కాలం లో అప్పటి బిక్కవోలు పోలీస్ అధికారి చేతులు మీదుగా ప్రారంభించడిన ఈ సంస్థ ఒక్కసారి పూట కూడా ఆగకుండా నిరుపేదలకు అన్నదానం చేస్తూ ఎందరికో ఆకలి తీరుస్తుంది. నడవలేని నిర్భాగ్యులకు ఇంటికి భోజనాలు అందిస్తూ ఎంతో మంది ప్రశంసలు అందుకొంది. ట్రస్ట్ చైర్మన్ గా పాత్రికేయులు కర్రి రామ కృష్ణా రెడ్డి కొనసాగుతున్నారు.తమ ట్రస్ట్ లో గ్రామం లోని అన్ని కులములకు సంబంధించి 56మంది సభ్యులు ఉన్నారని వారంతా ఒక కుటుంబంగా ఈ సంస్థ నడుపుతున్నారని కృష్ణా రెడ్డి తెలిపారు. ప్రతి రోజు సుమారుగా ఉదయం 40 సాయంత్రం 40మంది ఇక్కడ ఆకలి తీర్చుకొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానం జరిగే శాల ను స్వర్గీయ రంగంపేట సత్యనారాయణ రెడ్డి పేరుతో నడపడం జరుగుతుంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.తమ కార్యక్రమం లకు సహకరిస్తున్న యువతకు, గ్రామ పెద్దలకు, అనేక గ్రామాల నుండి సహకారం అందిస్తున్న అందరికీ ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాలు పొంగి పొర్లుతున్న వాగులు వంకలు జన జీవనానికి తీవ్ర అంతరాయం!



**నమస్తే హైదరాబాద్ :.** పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో తెల్లవారుజామున నుండి ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా,జెర్రీ వాగు,మడవాగు మరియు,చెరువులు పొంగిపొర్లి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.దీనివల్ల జన జీవనానికి అంతరాయం ఏర్పడి,కొన్నిచోట్ల వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించి నిలిచిపోయాయి,పలు గ్రామాలకు పట్టణాలకు రాకపోకల తీవ్ర అంతరాయం ఏర్పడింది.వరదల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.వారి పంటలు నీట మునిగిపోవడంతో జీవనోపాదికి దెబ్బతగిలింది.బాధిత ప్రాంతాలలో అధికారులు తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రజలు తెలియజేశారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి సార్ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ



**నమస్తే హైదరాబాద్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సార్ అని శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
నియోజకవర్గంలో రహదారులు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు, రైతులకు సాగు నీరు, త్రాగునీరు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కి వివరించి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా చంద్రబాబు గారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు

## కోనసీమ ఎర్ర చక్ర కేళి అరటికి విదేశాల్లో క్రేజ్..! స్పెషల్ ఏంటంటే..

కోనసీమ ముఖద్వారం రావులపాలెం పేరు చెప్పగానే టక్కున గుర్తొచ్చేది జాతీయస్థాయి ఖ్యాతినార్జించిన అరటి మార్కెట్. ఇక్కడి రైతులు వేల ఎకరాల్లో అరటి పంటను సాగు చేస్తూ ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. ఇలా అరటి ఉత్పత్తులు అధికంగా చేయడం వల్ల వేలాది మంది రైతులు, రైతు కూలీలు, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వాహనదారులు ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నారు. కాగా ఇక్కడి రైతులు సేద్యం చేస్తున్న అరటి రకాల్లో ఎర్రచక్రకెళ్ళి రకం విశేష ఆదరణ పొందుతుంది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు, అయినవిల్లి, అంబాజీపేట తదితర మండలాలతోపాటు పశ్చిమగోదావరి జిల్లా లోని పెరవలి, పెనుగొండ మండలాల్లో చక్రకేళి, బుషవలి, కర్పూర, బొంత, అమృతపాని, ఎర్ర చక్రకేళి వంటి రకాలు సుమారు 6000 ఎకరాల్లో అరటిని సాగుచేస్తున్నారు.కాగా ఎర్రచక్రకెలికి సింగపూర్, దుబాయ్, మలేసియా వంటి దేశాలలో క్రేజ్ ఉంది. దీంతో మద్రాస్, హైదరాబాద్ వంటి ముఖ్య పట్టణాలద్వారా ఈ ఎర్ర చక్రకేళి విదేశాలకు ఎగుమతి అవుతుంది.

1000 ఎకరాల్లో ఎర్ర అరటిసాగు

కోనసీమలో మొత్తం వివిధ అరటి రకాలు 6000 ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇతర రాష్ట్రాలు, దేశాల్లో గిరాకీ దృష్ట్యా మొత్తంగా పెద్ద మొత్తంలో 1000 ఎకరాల్లో ఈ ఎర్ర చక్రాకేలీ సాగుచేస్తూ లాబాల బాటలో నిలుస్తున్నారు. ఈ ఎర్రచక్ర కేలీ రకం అరటి గెలలకు మార్చి నెల నుంచి ఆగస్టు నెల వరకు సీజన్ కాక ఆ సీజన్లో ఒక్కొక్క అరటి గెల 500 నుంచి 600 రూపాయలు వరకు ధర పలుకుతుంది. అన్ సీజన్లో అంటే సెప్టెంబర్ నుంచి మరల మార్చ్ వరకు ఒక్కో గల 300 నుంచి 400 రూపాయలు పలుకుతుంది. ఇలా సీజన్ అన్ సీజన్లలో ధరలు గిట్టుబాటు కావడంతో రైతన్నలు ఈ పంటను విస్తారంగా సాగు చేస్తున్నారు.రంగు%ౌ%రుచిలో కొత్తదనం

సాధారణ అరటి పంటలకు రైతుకు ఎకరాకు రూ ఒక లక్ష నుంచి 1,50,000 వరకు ఖర్చు అవుతుండగా ఈ ఎర్రచక్రకెళ్ళి రకానికి మాత్రం ఎకరాకు రూ.4 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. అయితే ఇతర రాష్ట్రాల్లోనూ ఇతర దేశాల్లోనూ ఈ ఎర్రచక్రకెళ్లి అరటి పండుకు మంచి ఆదరణ లభిస్తుండడం లాభాలు వస్తుండడంతో రైతులు ఈ ఎర్రచక్రకేళి సాగు చేస్తున్నారు. రంగులో ఈ అరటిపండు ఎర్రగా ఎంతో అందంగా కనిపిస్తుంది%ౌ% అలాగే రుచిలో తక్కువ స్వీట్ కలిగి యాపిల్ టెస్ట్ ను కలిగి ఉంటుంది. అందువల్లే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ప్రజలు, విదేశిస్తులు ఎర్రచక్రకేళి రకాన్ని బాగా ఉపయోగిస్తున్నారు. సాధారణ అరటిపండు 100శాతం తీపి దనం కలిగి ఉంటే ఈ ఎర్రచక్రకెళ్లి రకం 25శాతం మాత్రమే తీపి తో ఉంటుంది. అందువల్ల షుగర్ పేషెంట్లు కూడా ఈ ఎర్రచక్ర కేలిని తింటున్నారని రైతులు చెబుతున్నారు.

**రంగులో ఈ అరటిపండు ఎర్రగా ఎంతో అందంగా కనిపిస్తుంది... అలాగే రుచిలో తక్కువ స్వీట్ కలిగి యాపిల్ టెస్ట్ ను కలిగి ఉంటుంది. అందువల్లే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ప్రజలు, విదేశిస్తులు ఎర్రచక్రకేళి రకాన్ని బాగా ఉపయోగిస్తున్నారు. సాధారణ అరటిపండు 100శాతం తీపి దనం కలిగి ఉంటే ఈ ఎర్రచక్రకెళ్లి రకం 25శాతం మాత్రమే తీపి తో ఉంటుంది. అందువల్ల షుగర్ పేషెంట్లు కూడా ఈ ఎర్రచక్ర కేలిని తింటున్నారని రైతులు చెబుతున్నారు.**



## టెంపుల్ టౌన్ అమరావతి అభివృద్ధి పై మరోసారి అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**నమస్తే హైదరాబాద్ :**టెంపుల్ టౌన్ అమరావతి అభివృద్ధి పై మరో సారి అసెంబ్లీలో మాట్లాడిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
జీరో అవర్ లో మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అమరావతి టౌన్ అభివృద్ధికి నోచుకోలేదన్న ఎమ్మెల్యే.
అమరావతి టౌన్ ను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయాలని మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే మాట్లాడి సంబంధిత లేఖలను కూడా అందించడం జరిగిందన్న ఎమ్మెల్యే.
అమరావతి టౌన్ తోపాటు ప్రసిద్ధి గాంచిన అమరేశ్వర స్వామి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేయాలన్న ఎమ్మెల్యే.
అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ తో పాటు దేవాలయానికి నిద్ర చేసేందుకు వచ్చే వారికి అవసరమైన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే.
నిద్ర చేసేందుకు శివాలయానికి వచ్చే వారు నిద్ర చేయడానికి వసతులు లేక చెట్టుకింద పడుకునే పరిస్థితి ఉందన్న ఎమ్మెల్యే.
దేవాదాయ శాఖ మంత్రి వెంటనే అమరావతి అమరేశ్వరస్వామి దేవాలయాన్ని పరిశీలించి అవసరమైన నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలని కోరిన ఎమ్మెల్యే.లి శివరాత్రి ఉత్సవాలను రాష్ట్ర ఉత్సవాలుగా కోటప్పకొండ,శ్రీకాళహస్తి దేవాలయాల్లో చేసినట్టు అమరావతిలో కూడా చేయాలని కోరిన ఎమ్మెల్యే.
రానున్న సంవత్సరం నుండే అమరావతిలో రాష్ట్ర శివరాత్రి ఉత్సవాలను నిర్వహించేలా కృషి చేయాలని కోరిన ఎమ్మెల్యే.

# హెచ్ఐవి గురించి చర్చిద్దాం హెచ్ఐవి ని నివారిద్దాం

## ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్






**నమస్తే హైదరాబాద్ :** హెచ్ఐవి గురించి చర్చిద్దాం హెచ్ఐవి ని వారిద్దాం అని మన భావి తరాలు హెచ్ఐవి బారిన పడకుండా రక్షించుకోవాలంటే, మరొకసారి హెచ్ఐవి గురించిన జ్ఞానాన్ని తెలుసుకోవటానికి మరియు చర్చించటానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు శుక్రవారం క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ , జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో నరసరావుపేట లోని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వాహనం ప్రొజెక్టర్ ద్వారా హెచ్ఐవి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాప్తి చెందే పద్ధతి, హెచ్ఐవి వ్యాప్తి నివారణ చర్యలు వివరించారు. హెచ్ఐవి గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రచురించిన కరపత్రములు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భూలక్ష్మి ఆరోగ్య కార్యకర్త అనుపమ టిబి సూపర్వైజర్ సౌజన్య, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఎల్ నాగలక్ష్మి, కె ఈశ్వర్, ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఐదవ రోజు అమ్మవారికి వస్త్రాలు, ఫలహారం బహుకరించిన గుంజ గంగారావు



: బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ దేవి మహాలక్ష్మి అమ్మవారి అలంకరణకు బెల్లంకొండ మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు ఐదో రోజు వస్త్రాలు పలహారం శుక్రవారం బహుకరించారు ఈ సందర్భంగా అమ్మవారి దయతో నియోజకవర్గం లో ప్రతి ఇల్లు సంతోషంగా ఉండాలన్నారు దసరా మహోత్సవాన్ని రాష్ట్ర, పెద్దకూరపాడు నియోజకవర్గ ప్రజలు ఘనంగా జరుపుకోవాలని తెలిపారు కూటమి ప్రభుత్వానికి అమ్మవారి దయ ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో నితీష్, మణికంఠ, ఏసుపదం, రాంబాబు, తమ్మిశెట్టి వెంకటగిరి, ముఠామేస్త్రి గాలం నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు,

# దసరా నుంచి దీపావళి వరకు - "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" ప్రచార కార్యక్రమాలు

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నమస్తే హైదరాబాద్ :** జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరనుందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు.

శుక్రవారం కలెక్టరేట్ లో జీఎస్టీ అమలు ,అవగాహన కార్యక్రమం పైన సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు ఎంతగానో మేలు చేకూర్చనున్నాయన్నారు. నిత్యావసర సరుకులు, గృహ ఉపకరణాలు, ఔషధాలు , విద్య , స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు , క్రీడా వస్తువులు, రవాణా, హెూటల్ తదితర రంగాలలో నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణల కారణంగా సెప్టెంబర్ 22 నుంచి పన్నులు తగ్గుతాయని కలెక్టర్ వివరించారు. వ్యవసాయ ఉపకరణాల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయని అన్నారు.

జీఎస్టీ సంస్కరణలతో కలిగే మేలును ప్రజలకు వివరించడానికి, అవగాహన కల్పించడానికి సూపర్ జిఎస్టి –సూపర్ సేవింగ్స్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా దసరా నుండి దీపావళి వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలకి జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా, వాణిజ్య పన్నుల శాఖ నోడల్ డిపార్ట్మెంట్ గా వ్యవహరిస్తుందన్నారు.

జిల్లా మండల మున్సిపాలిటీ గ్రామ వార్డు స్థాయిలో వివిధ శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించే అంశంపై చర్యలు చేపడతామన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జిఎస్టి హెల్ప్ డెస్క్ లో ఏర్పాటు చేసి ఆయా శాఖలకు సంబంధించిన ఏఏ వస్తువులపై జీఎస్టీ సంస్కరణల అనంతరం ధరలు తగ్గనున్నాయో వివరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు హౌస్ హెూల్డ్ సేవింగ్స్ సంబంధించి జిల్లాలోని గ్రామ వార్డు సచివాలయాలు వద్ద ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, జీఎస్టీ సంస్కరణలకు ముందు తరువాత ధరలు తగ్గడం గురించి ప్రదర్శనలు తదితరాలను వివరిస్తారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సంస్కరణల మేలును వివరిస్తారని తెలిపారు.

సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 6 వరకు

వ్యవసాయం మరియు ఇతర వృత్తులకు సంబంధించిన వ్యక్తులకు కలిగే మేలును రైతు సేవా కేంద్రాలు, జిల్లా, మండల నియోజకవర్గ కేంద్రాల వద్ద అవగాహన కల్పిస్తారన్నారు. ట్రాక్టర్ ర్యాలీలు, వ్యవసాయ పరికరాల ప్రదర్శనలు, మేళాలు, వర్క్ షాప్ లు, ఫ్లయర్ల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు.

అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 13 వరకు

మానవ వనరుల అభివృద్ధి, సాంకేతికత డిజిటల్ సాధికారత కు సంబంధించిన రంగాలలో జరిగే మేలును పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, ఉన్నత విద్యాసంస్థలు, ఆసుపత్రులు ,ఆరోగ్య కేంద్రాలు జిల్లా మండల నియోజకవర్గ కేంద్రాల వద్ద ఎస్సే రైటింగ్, పెయింటింగ్ కాంపిటీషన్లు, ఉపన్యాస పోటీలు, ఎగ్జిబిషన్లు మేళాలు సెమినార్లు తదితర కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తామని కలెక్టర్ వివరించారు.

అక్టోబర్ 14 నుంచి 18 వరకు

అభివృద్ధి సంపద సృష్టి రంగాల మీద జీఎస్టీ సంస్కరణల కారణంగా కలిగే మేలును వివరించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అదే విధంగా జిల్లా స్తాయిలో షాపింగ్ వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

అక్టోబర్ 19 కు ఒక రోజు ముందుగా ప్రజల ను భాగస్వామ్యం చేస్తూ, సామూహిక దీపావళి వేడుకలు జిల్లాస్థాయిలో నిర్వహించే విధంగా చర్యలు చేపడతామని కలెక్టర్ వివరించారు.

అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేస్తూ జిఎస్టి సంస్కరణల కారణంగా ప్రజలకు కలిగే మేలును క్షేత్రస్థాయిలో వివరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాజిక్ డ్రైన్స్ వర్క్ ని పరిశీలించిన పిడి సిద్ధ లింగమూర్తి



**నమస్తే హైదరాబాద్ :** క్రోసూరు మండలంలో నీ పైలెట్ ప్రాజెక్ట్ క్రింద గాదేవారిపాలెం గ్రామంలో జరుగున్న మ్యాజిక్ డ్రైన్స్ పనిని శుక్రవారం పరిశీలించారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పల్నాడు జిల్లా అధికారి సిద్ధ లింగమూర్తి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సి సి, డ్రైన్స్ లేని కాలువలను ఈ నెల చివరి నాటికీ పూర్తీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఏపీ డి పి వెంకట నారాయణ ఏపీవో, ఇసి, టిఏ ,ఎఫ్ఏ, లు ఉన్నారు అలాగే మండలంలోని 89 27 ఉపాధి హామీ కుటుంబాలకు ఈ కేవైసీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు గ్రామంలోని యాదా సీతయ్య కుటుంబంని కి ఈ కేవైసీ ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాలన్నారు

# సిగ్గు,సిగ్గు తిరుమలలో పరకామణి సైతం వదలని వై.సి.పి చౌట శ్రీనివాసరావు



**నమస్తే హైదరాబాద్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మరియు సత్తెనపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సూచనల మేరకు రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు ఆద్వర్యంలో శుక్రవారం సత్తెనపల్లి పట్టణంలో పలు ప్రాంతాల్లో గోడ పోస్టర్లు అంటించారు.అక్కడ ఉన్న ప్రజలకు గత వై.సి. పి ప్రభుత్వంలో తిరుమలలో ప్రతి భక్తుడు పరమ పవిత్రంగా రూపాయి,రూపాయి కూడబెట్టిన డబ్బును మరియు వారు ముడుపుల రూపంలో వడ్డించిన పరకామణి సైతం వదిలిపెట్టలేదు అని అన్నారు. వై.సి.పి ప్రభుత్వం అవలంబించిన మరియు అవమాన పరిచిన హిందూ వ్యతిరేక విధానాలు ఎండగట్టారు. మహపాపం ఆంధ్రపదేశ్ ఈ అవమానాన్ని సహించదు అని గోడ పోస్టర్లు స్వయంగా నాయకులు అంటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు ,20 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మారెళ్ళ వీరాంజనేయులు (స్వామి), తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బుడగాల సుబ్బారావు , కో క్లస్టర్ జింకా లోకేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు ,20 వార్డు బూత్ కమిటీ కన్వీనర్ ఒగ్గి సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# జీఎస్టీ తగ్గింపుతో మెరుగుపడిన ప్రజల ఆర్థిక పరిస్థితి కొమ్మాలపాటి శ్రీధర్




**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిన విధంగానే జీఎస్టీ తగ్గింపుతో ప్రజల తలసరి ఆదాయం మెరుగుపడుతుందని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో పట్టణంలో శుక్రవారం పలు కిరాణా, మెడికల్ , ఎలక్ట్రానిక్ పలు దుకాణాలను సందర్శించి వ్యాపారస్తులు, వినియోగదారులతో కొమ్మలపాటి మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ....

దేశంలో విప్లవాత్మమైన మార్పులతో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి జీఎస్టీని తగ్గించారని, దీని వలన సామాన్యులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందని కొమ్మలపాటి చెప్పారు. ఒక్కొక్క కుటుంబానికి నెలకి మూడు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు లబ్ది చేకూరుతుందన్నారు. తగ్గించిన జీఎస్టీ అమలకు వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. దీపం పథకంలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తిలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ఇప్పటికే ప్రజలు పొదుపు చేసుకుంటున్నారన్నారు. మరింతగా ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చేందుకు జీఎస్టీ తగ్గింపు దోహదపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఉండడం వలన భారత దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే ఐదోవ స్థానంలో నిలపడం అభినందనీయమన్నారు. వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# సింహ వాహనంపై యోగ నరసింహుని అలంకారంలో మలయప్ప..

తిరుమలలో జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా సాగుతున్నాయి. సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో భక్తులకు కోసం తరలి వచ్చిన స్వామికి ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవకోలాహలంగా జరిగింది. సింహ వాహనం దర్శనంతోనే ధైర్యసిద్ధిశ్రీవారు మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. ఉదయం నిద్ర లేవగానే దర్శించే వస్తువుల్లో 'సింహదర్శనం' అతి ముఖ్యమయింది. సింహ రూప దర్శనంతో దైర్యం, శక్తి, తేజస్సు వంటి శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టలను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు నిరూపించారు. శుక్రవారం ఉదయం సింహ వాహనసేవలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ జానపద నృత్యాలు, కళారూపాలకు అద్భుత వేదికగా నిలిచాయి. వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన వైవిధ్యమైన కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మొత్తం 9 రాష్ట్రాలకు చెందిన 20 బృందాలు, 557 మంది కళాకారులు పాల్గొని వాహనసేవ వైభవాన్ని మరింతగా పెంచారు.తెలంగాణకు చెందిన గుస్సడీ నృత్యం, గుజరాత్కి చెందిన తిప్పని, మహారాష్ట్ర లవణి, ఆంధ్రప్రదేశ్ కళాకారులు భరతనాట్యం, నవదుర్గ, కూచిపూడి.. అస్సాం కి చెందిన కళాకారులు బిహు నృత్యం, ఒడిశాలోని సంపల్పురి నృత్యం, ఝూర?ండ్ గౌరాసుర్.. కర్ణాటక వాసులచే శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం, పశ్చిమ బెంగాల్ కళాకారులవారు ఢాక్ నృత్యం.. మొదలైన కళా ప్రదర్శనలు భక్తులకు అపూర్వమైన అనుభూతిని కలిగించాయి.

సింహ వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, సివిఎస్వో మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# సినిమా



## సినిమా బాన్ చేయాలని డిమాండ్ చేశారు.. కట్ చేస్తే వందరోజులు ఆడింది..

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం విశ్వంభర చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఇందులో ఆషిక రంగనాథ్, త్రిష హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీజర్ ఆకట్టుకున్నాయి. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాతోపాటు డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నారు చిరంజీవి. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ కూడా జెట్ స్పీడ్ తో జరుగుతుంది. ఈ సినిమా మన శంకరవరప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అనే టైటిల్ ను ఖరారు చేశారు.ఇదిలా ఉంటే మెగాస్టార్ సినిమాను ఒకానొక సమయంలో బ్యాన్ చేయాలని పెద్దెత్తున వాదనలు జరిగాయి. మహిళా సంఘాలు చిరంజీవి సినిమా పై మండిపడ్డారు. కానీ ఆ సినిమా విడుదల తర్వాత మంచి విజయాన్ని అందుకుంది. ఏకంగా 100రోజులు ఆడింది ఆ సినిమా.. ఇంతకూ ఆ సినిమా ఎదో తెలుసా.? ఆ సినిమానే అల్లుడా మజాకా.. 1995లో విడుదలైన ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఈ.వి.వి. సత్యనారాయణ డైరెక్టర్ చేశారు. చిరంజీవి హీరోగా, రమ్యా కృష్ణ, రంభ, లక్ష్మి, కోట శ్రీనివాస రావు ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. పోసాని కృష్ణమురాలి రాసిన స్క్రిప్ట్ కు రాజ్-కోటి సంగీతం అందించారు. ఈ సినిమాలో చిరంజీవి పాత్ర అల్లుడు సీతారాముడు, అతని అత్త లక్ష్మి పాత్ర మధ్య కామెడీ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.





## ఆయుర్వేద రారాజు అశ్వగంధ.. వీళ్లకు విషంతో సమానం..!

అశ్వగంధ ఆయుర్వేదంలో ముఖ్యమైన మూలిక. ఇది ఒత్తిడిని తగ్గించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, శారీరక శక్తిని పెంచడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. దాని వేర్లు గుర్రపు వాసన రావడం వల్ల దీనికి అశ్వగంధ అనే పేరు వచ్చిందని ఆయుర్వేదంలో ప్రస్తావించారు. పురాతన ఔషధమైన అశ్వగంధ శరీరానికి, మనస్సుకు కూడా గొప్ప వరంగా చెబుతారు. కానీ, పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన అశ్వగంధ కొందరు వ్యక్తులకు మాత్రం చాలా డేంజర్ అంటున్నారు. దీని వల్ల తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయని అంటున్నారు. అవేంటో ఇక్కడ చూద్దాం..

అశ్వగంధ ఎంతో అద్భుతమైన మూలిక. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు అనేక వ్యాధులకు దివ్యౌషధంగా పనిచేస్తుంది. కానీ అశ్వగంధ వినియోగం కొందరికి మాత్రం హానికరం అంటున్నారు నిపుణులు. తక్కువ రక్తపోటు ఉన్నవారు అశ్వగంధను తినకూడదు. ఇది రక్తపోటు మరింత తగ్గడానికి కారణమవుతుంది. గర్భిణీ స్త్రీలు కూడా అశ్వగంధను తినకూడదని వైద్యులు చెబుతున్నారు.

హైపర్ థైరాయిడ్ రోగులు కూడా జాగ్రత్తగా ఉండాలి. అశ్వగంధ నిద్రను పెంచుతుంది. ఇది మందుల ప్రభావాన్ని పెంచుతుంది. కాబట్టి నిద్ర మాత్రలు తీసుకునేవారు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. అధిక మొత్తంలో దీనిని తీసుకోవడం వల్ల కడుపులో చికాకు లేదా విరేచనాలు సంభవించవచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా గర్భిణులు, పాలిచ్చే తల్లులు వీటిని తీసుకోకూడదని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ బృందం పేర్కొంది.



## వామ్మో.. రామెన్ నూడుల్స్ తింటే చావు కొనితెచ్చుకున్నట్లేనా? భయంకరమైన నిజాలు

తరచుగా రామెన్ తినే వ్యక్తులు వారానికి ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే పరిమితం చేసిన వారితో పోలిస్తే మరణ ప్రమాదం 1.5 రెట్లు ఎక్కువగా ఉందని కనుగొన్నారు. ఈ అధ్యయనంలో భాగంగా యమగాట ప్రిఫెక్చర్‌లోని 40 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల 6,725 మంది నివాసితులను దాదాపు నాలుగున్నర సంవత్సరాల కాలంలో అనుసరించారు. జపాన్‌లోని ఈశాన్య యమగటా ప్రిఫెక్చర్‌లోని విశ్వవిద్యాలయాలు నిర్వహించిన ఉమ్మడి పరిశోధనలో దేశంలో అత్యధికంగా రామెన్ వినియోగానికి పేరుగాంచిన ప్రాంతం, తరచుగా రామెన్ తినే వ్యక్తులు వారానికి ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే పరిమితం చేసిన వారితో పోలిస్తే మరణ ప్రమాదం 1.5 రెట్లు ఎక్కువగా ఉందని కనుగొన్నారు. ఈ అధ్యయనంలో భాగంగా యమగాట ప్రిఫెక్చర్‌లోని 40 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల 6,725 మంది నివాసితులను దాదాపు నాలుగున్నర సంవత్సరాల కాలంలో అనుసరించారు. వారు ఎంత తరచుగా రామెన్ తింటున్నారనే ఆధారంగా వారిని వర్గీకరించారు.

అధ్యయనంలో పాల్గొనేవారిని నెలకు ఒకసారి కంటే తక్కువ నుండి వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సార్లు వరకు వర్గాలుగా విభజించారు. వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సార్లు రామెన్ తినేవారిలో, వారానికి ఒకటి లేదా రెండుసార్లు తినేవారి కంటే మరణ ప్రమాదం 1.52 రెట్లు ఎక్కువగా ఉందని కనుగొన్నారు. రసంలో సగానికి పైగా తినే వ్యక్తులు మరణ ప్రమాదాన్ని కూడా ఎక్కువగా ఎదుర్కొంటున్నారని అధ్యయనం పేర్కొంది. 70 ఏళ్లలోపు పురుషులు ముఖ్యంగా ప్రభావితమైనట్లు కనిపించారు.

క్రమం తప్పకుండా మద్యం సేవించే వారిలో ప్రమాదం మరింత పెరిగింది, మితమైన రామెన్ తినేవారి కంటే వారి మరణ ప్రమాదం దాదాపు మూడు రెట్లు ఎక్కువ. వారానికి ఒకటి లేదా రెండుసార్లు రామెన్ తిన్న సమూహంలో అత్యల్ప మరణాల రేటు కనుగొన్నారు. అప్పుడప్పుడు విందు సురక్షితంగా ఉండటమే కాకుండా చాలా అరుదుగా రామెన్ తినడం కంటే తక్కువ ప్రమాదకరమని పరిశోధకులు సూచించారు. ఈ పరిశోధన ఫలితాలు ఆగస్టులో ది జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్, హెల్త్ అండ్ ఏజింగ్‌లో ప్రచురితమైంది.

రామెన్ ఎందుకు ప్రమాదకరం?రామెన్ రసం ఉప్పగా ఉంటుంది. ప్రజలు దానిని పూర్తిగా తాగినప్పుడు శరీరంలో ఉప్పు శాతం తీవ్రంగా పెరుగుతుంది. అందులో ఉండే అధిక సోడియం అధిక రక్తపోటు, స్ట్రోక్, కడుపు క్యాన్సర్‌కు కారణం అవుతుంది. "ఈ అధ్యయనం జపనీస్ కమ్యూనిటీ నివాసితులు తరచుగా రామెన్ నూడుల్స్ తీసుకుంటారని, అధిక తీసుకోవడం వివిధ కోమోర్బిడిటీలతో ముడిపడి ఉందని చూపించింది" అని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

"సోడియం తీసుకోవడం తగ్గించడానికి, రసం తాగకుండా ఉండాలి, బదులుగా పోషకాహారాన్ని సమతుల్యం చేసుకోవడానికి కూరగాయలను జోడించాలి" అని అధ్యయనంలో పాల్గొన్న యోనెజావా యూనివర్శిటీ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ సైన్స్ నుండి డాక్టర్ మిహో సుజుకి సలహా ఇచ్చారు.

## అభిషేక్, తిలక్ వీర విహారం.. లంక ముందు భారీ టార్గెట్..

2025 ఆసియా కప్‌లో చివరి సూపర్ ఫోర్ మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్ వర్సెస్ శ్రీలంక మధ్య జరుగుతోంది. శ్రీలంక టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. 20 ఓవర్లు ముగిసేసరికి భారత జట్టు 5 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. తిలక్ వర్మ హాఫ్ సెంచరీ మిస్ అవ్వగా, అభిషేక్ వర్మ హాట్రిక్ హాఫ్ సెంచరీతో మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు.

హార్దిక్ పాండ్యా 2 పరుగులకే ఔటయ్యాడు. దుష్మంత చమీర తన సొంత బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. సంజు సామ్సన్ (39 పరుగులు)ను చరిత్ అసలంక, అభిషేక్ శర్మ (61 పరుగులు)ను వనిందు హసరంగా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12 పరుగులు)ను శుభ్‌మాన్ గిల్ (4 పరుగులు)ను మహీష్ తీక్షణా అవుట్ చేశారు.

భారత్: అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ మరియు వరుణ్ చక్రవర్తి.

శ్రీలంక: పాతుమ్ నిశంక, కుసల్ మెండిస్, కుసల్ పెరీరా, జనిత్ లియానాగే, చరిత్ అసలంక (కెప్టెన్), దసున్ షనక, కమిందు మెండిస్, వనిందు హసరంగా, దుష్మంత చమీర, మహేశ్ తీక్షణ, నువాన్ తుసార.



## 19 సిక్స్‌లు, 31 ఫోర్లు.. ట్రిపుల్ సెంచరీతో గత్తరలేపిన అభిషేక్..

ఆసియా కప్ 2025 సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భారత్, శ్రీలంక మధ్య జరుగుతోన్న మ్యాచ్‌లో యువ విధ్వంసక బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో, అభిషేక్ ఈ సీజన్‌లో తన ట్రిపుల్ సెంచరీని సాధించాడు. ఈ ఘనత సాధించిన తొలి బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఈ ఘనత అతనికి చారిత్రాత్మకమైనది. ఎందుకంటే, అతను ఆసియా కప్‌లో ఆడటం ఇదే మొదటిసారి.

సెంచరీని కోల్పోయినప్పటికీ చరిత్ర సృష్టించిన అభిషేక్..

అయితే, గత రెండు మ్యాచ్‌ల మాదిరిగానే, ఈ మ్యాచ్‌లో కూడా అభిషేక్ సెంచరీ సాధించే అవకాశం ఉంది. కానీ, భారీ షాట్ ఆడటానికి ప్రయత్నిస్తుండగా, అతను బౌండరీ వద్ద క్యాచ్ ఔట్ అయ్యాడు. అభిషేక్ 31 బంతుల్లో 61 పరుగులు చేసి, రెండు సిక్సర్లు, ఎనిమిది ఫోర్లతో ఫాస్ట్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడాడు. అభిషేక్ కేవలం 22 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. టోర్నమెంట్‌లో ఇది అతని వరుస మూడో హాఫ్ సెంచరీగా మారింది. ఈ ఇన్నింగ్స్‌తో, అభిషేక్ తన కోసం ఒక భారీ రికార్డును సృష్టించాడు.

ట్రిపుల్ సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌మన్..

ఈ సీజన్‌లో శ్రీలంకపై హాఫ్ సెంచరీతో అభిషేక్ శర్మ 300 పరుగుల మార్కును చేరుకున్నాడు. ఒకే టీ20 ఆసియా కప్ సీజన్‌లో 300 పరుగులు చేసిన తొలి బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఈ ఫార్మాట్‌లో ఆసియా కప్‌లో ఒకే సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా పాకిస్తాన్‌కు చెందిన మహ్మద్ రిజ్వాన్ రికార్డును కూడా అభిషేక్ బద్దలు కొట్టాడు. 2022లో రిజ్వాన్ 281 ??పరుగులు చేశాడు. అదే సీజన్‌లో భారత దిగ్గజం విరాట్ కోహ్లీ 276 పరుగులు చేశాడు.

టీ20 ఆసియా కప్‌లో ఒకే సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్స్..

అభిషేక్ శర్మ %-% 309 పరుగులులి

మహ్మద్ రిజ్వాన్ %-% 281 పరుగులు

విరాట్ కోహ్లీ %-% 276 పరుగులు

ఇబ్రహీం జద్రాన్ %-% 196 పరుగులు

బాబర్ హయత్ %-% 194 పరుగులు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..